بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ      نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ      وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Huzur-e-Anwar 12.02.2016 (Telugu)**

**స్వచ్ఛతతో అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లుము. నవాఫిల్ (అదనపు సత్కార్యములు) చేయుము, ఉపవాసములుండుము, దుఆలు (ప్రార్థనలు) చేయునిదే, అల్లాహ్ తఆలా కరుణను ఉత్తేజపరచనిదే మరో దారి మనకు లేదు.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 12.02.2016 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు తమ విభిన్న ఖుత్బాలు, ఉపన్యాసములలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రస్తావించిన పలు గుణపాఠము గల విషయములు, కథలను ప్రస్తావించినారు. వివిధ సమయములలో వీటిని నేను ప్రస్తావించినాను, నేడు కూడ కొన్నిటిని ప్రస్తావింతును.

అల్లాహ్ తఆలా తన తరపున ఒకరిని నియమించినప్పుడు లేదా సందేశహరులను పంపినప్పుడు వారికి సహకరించును, సహాయమందించునని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఈ అంశమును ప్రస్తావించినారు. సత్యమును బహిర్గతపరచుటకు ప్రపంచములోని అధిక జనాభాను వారి నేరముల వలన శిక్షించదలచినచో శిక్షించుటకు సంశయించడు. ఈ విషయములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తెలిపిన ఒక కథను ప్రస్తావించుచు ఇట్లనిరి. బాల్యములో కథలను వినే ఉత్సాహము మాకుండెను. మేము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను కోరగా గుణపాఠము కలిగింపజేసే కథలు వారు మాకు వినిపించేవారు. ఒక సారి మాకు వారొక కథ ఇట్లు వినిపించిరి. ప్రజలు చాలా చెడిపోయినందున, పాపములు అధికముగా చేసినందున హజ్రత్ నూహ్ అలైహిస్సలాం కాలములో శిక్ష వచ్చినది. వారు పాపములలో పెరుగుచున్న కొద్ది అల్లాహ్ తఆలా దృష్టిలో వారి విలువ పడిపోయేది. చివరికి ఏమైనదనగా ఒక పర్వత శిఖరమున ఒక వృక్షముండెను. అక్కడ పిట్టగూడులో ఒక పిట్ట బిడ్డ యుండెను. ఆ బిడ్డ తల్లి ఎక్కడికో పోయి, తిరిగిరాలేక పోయెను. బహుశా చనిపోయినదో లేదా ఏ కారణమైనదో తెలియదు. ఈ పిట్ట బిడ్డకు దాహమయ్యెను, బాధపడుచు నాలుక బయటికి తీసెను. అప్పుడు అల్లాహ్ తఆలా దీనిని చూచి దేవదూతలతో ఇట్లనెను. వెళ్లి నీరు కురిపించుము, ఈ పర్వత శిఖరమున యున్న వృక్షముపై యున్న పిట్టగూడు వరకు నీరు చేరి, ఆ పిట్ట బిడ్డ నీరు త్రాగేంత కురిపించుము. దేవుడా! అక్కడికి నీరు చేర్చినచో ప్రపంచమంతా నాశనమగునని దేవదూతలు వేడుకొనిరి. పరవాలేదు, ఈ పిట్టబిడ్డకు నా దృష్టిలో యున్నంత విలువ కూడ ప్రపంచ ప్రజలకు లేదని అల్లాహ్ తఆలా అనెను.

వాస్తవానికి ఇదొక కథ. కాని సత్యము, సన్మార్గముపై లేని ప్రపంచము మొత్తం కలిసి కూడ అల్లాహ్ తఆలా దృష్టిలో ఆ పిట్ట బిడ్డ విలువకు సమానము కాదనే గుణపాఠము ఇందులో గలదు. సత్యముపై నిలువ వలెనని మనము ఈ కథతో గుణపాఠము నేర్చుకొందుము. ప్రపంచముపై ధర్మమునకు ప్రాధాన్యత ఇత్తుము, తమలోని దుష్టత్వములను దూరము చేసుకొందుము, సత్కార్యములను స్థాపింతుమని మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను నమ్మినాము. కాని కాలము గడుచుచున్న కొద్ది తమ స్థితిలో ప్రగతి బదులు క్షీణత వచ్చుచున్నచో, మన స్థితి దిగజారుచున్నచో మనము మన ఉద్దేశముతో దూరము పోవుచున్నాము. అప్పుడు అల్లాహ్ తఆలా కూడ మనలను పట్టించుకోడు.

ప్రపంచ దీన స్థితిని ప్రస్తావించుచు హుజూరె అన్వర్ ఇట్లనిరి. నాశనము చేయుచ్ను ఈ భూకంపములు, తూఫాన్, అల్లర్లు, విపరీత వర్షములకు కారణము పాపములు అధికమగుటయే. అల్లాహ్ తఆలా జారీ చేయుచున్న ఇదొక హెచ్చరిక. అల్లాహ్ తఆలా హెచ్చరించుచున్నాడు. ప్రపంచమును చైతన్యపరచుట, తమను సంస్కరించుకొననిచో అల్లాహ్ తఆలా ప్రపంచములో ఘోర విపత్తును సృష్టించవచ్చునని తెలుపుట అహ్మదీయుల గొప్ప బాధ్యత.

హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి. ప్రపంచములో తమ హక్కులను పొందుటకు మాట్లాడుదురు. దానితో ఇతరులకు ఎంత నష్టము కలుగునో చూడరు. ప్రతి వ్యక్తి తన హక్కు తీసుకునే బదులు ఇతరుల హక్కులను చెల్లించు, స్థాపించుటకు ప్రయత్నించవలెనని ఇస్లాం ఆదేశించును. ఈ అంశము గురించి హుజూర్ అల్లాహ్ తఆలా అనుచరుల ఒక విశ్వాసపూరిత సంఘటనను ప్రస్తావించినారు. జాపాన్ గత ప్రయాణములో చాలా మంచి స్వభావికులైన ఒక క్రైస్తవ పాద్రి నన్ను ఇట్లు ప్రశ్నించెను. శాంతికి అసలు నిర్వచనమేమిటి ? ఎలా స్థాపించగలరు. శాంతికి అసలు నిర్వచనమేమిటో నాకిప్పటి వరకు సరియైన సమాధానము లభించలేదు. నేను వారికి ఇట్లు తెలిపితిని. నేనింతకు ముందు ప్రస్తావించినాను. ఇస్లాం తెలుపుచున్నదేమనగా తమ కొరకు కోరునదే ఇతరుల కొరకు కోరుము. ఇలా చేసినప్పుడు ఒకరు మరొకరి హక్కులను స్థాపించువారగుదురు. హక్కులను స్థాపించినప్పుడు శాంతి ఏర్పడును. పరస్పరము శాంతి సందేశము కూడ పంపువారగుదురు. ఈ నిర్వచనమును నేను మొదటి సారి విన్నాను. నాకు చాలా నచ్చినది.

హుజూర్ ఇట్లనిరి. ప్రతి సమస్యకు సరియైన మార్గము ఇస్లాం మాత్రమే చూపును. కాని దీని ఆచరణీయ ఉదాహరణను చూపనిదే ప్రపంచమును ఒప్పించలేము. అక్రమ హక్కు పొందే ప్రశ్నే తలెత్తదు. సరియైన హక్కును కూడ వీడుటకు సిద్ధమైనప్పుడు శాంతి ఏర్పడును. హుజూరె అన్వర్ హ॥్రత్ ఇమామ్ హసన్, హ॥్రత్ ఇమామ్ హుసేన్ గార్ల ఒక సంఘటనను వినిపించినారు. ఒక సారి ఇద్దరి మధ్య వాదన జరిగెను. ఇమామ్ హుసేన్ కఠినముగా ప్రవర్తించినను ఇమామ్ హసన్ మొదట క్షమాపణ కోరిరి. దీనికి కారణము ఇట్లు తెలిపిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి ఇట్లు ఉపదేశించిరి. ఇద్దరు పరస్పరము జగడమాడినప్పుడు వారిలో మొదట సంధికి సిద్ధమైన వ్యక్తి రెండవ వ్యక్తి కంటే ఐదు వందల సం॥లు ముందు స్వర్గములో ప్రవేశించును. ఇది విని నా హృదయములో ఇట్లు ఆలోచన కలిగెను. నిన్న హుసేన్ నాతో వాదనకు దిగెను. నాతో కఠినముగా ప్రవర్తించెను. హుసేన్ నాతో క్షమాపణ కోరుటకు ముందుగా వచ్చి, నాతో సంధి కుదుర్చుకున్నచో ఇక్కడ కూడ నాతో కఠినముగా వ్యవహరించబడెను, పరలోకములో కూడ నేను వెనుక యుండిపోదును. కనుక నేను నిర్ణయించినదేమనగా ఇక్కడ జరిగినదేదో జరిగినది. కాని నేను మొదట క్షమాపణ కోరి స్వర్గములో ఐదు వందల సం॥లు ముందే ప్రవేశింతును. మనము ఆచరించవలసిన దృక్పథము ఇదే.

మరో ఆసిక్తికర సంఘటన తెలిపిన తరువాత హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రపంచ వివాదములు వ్యర్థమైనవని తెలుపుటకు హ॥్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ ఉదాహరణను తెలిపేవారు. నాదేమున్నది, నీదేమున్నది. బానసకు ఏది స్వంతము కాదు. నేను దైవ దాసున్ని అన్నప్పుడు దీని అర్థమేమనగా తనది ఇప్పుడు ఏమి లేదు.

మనము ప్రవక్తృత్వ కాలము నుండి దూరము పోవుచున్నాము. ఇక ముందు కూడ దూరము వెళ్లెదము. మనము ఇటువైపు దృష్టి సారించవలెను. ఇంతకు ముందు కూడ నేను సూచించినాను. దైవ దాసున్ని అను హక్కును మనము ఎలా చెల్లించగలమో అర్థము చేసుకోవలసిన అవసరమున్నది. మన అహంకారము, మొండితనమును వీడవలెను. అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ప్రయత్నించవలెను.

ఈ సం॥ కూడ ఎన్నికల సం॥. జమాఅత్ పరంగా ఈ సం॥ ఎన్నికలు జరుగును. ఈ విధముగా తమ ఆలోచనలను సన్మార్గముపై వేయవలసిన అవసరమున్నది. ప్రార్థన తరువాత ప్రతి సంబంధమును, ప్రతి బంధుత్వమును వీడి తన హక్కును సరియైన రీతిలో ఉపయోగించవలెను, ఓటు వేయవలెను. అనంతరం వెలువడిన తీర్పును ఆమోదించవలెను. తమ వ్యక్తిగత విషయములను పూర్తిగా వీడి ఓటు వేయవలెను. ఫలానా వ్యక్తిని ఎందుకు నియమించినారు, ఫలానా వ్యక్తిని ఎందుకు నియమించలేదని, ఆమె ఇటువంటది, అటువంటిదని ఉపశాఖలలో కూడ ప్రశ్నలు తలెత్తును. ఇటువంటి మూర్ఖత్వముల నుండి దూరముండవలెను. ఎంత కాలము కొరకు వారిని నియమించినా అప్పటి వరకు పూర్తిగా సహాకారమందించవలెను.

హ॥్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) కథనము ప్రకారము హుజూరె అన్వర్ ఇట్లు ప్రస్తావించిరి. దృఢ సంకల్పముతో విశ్వాసుడు ప్రయత్నించి, దానిని అంతము వరకు చేర్చవలెను. పూర్తిగా ఇతరులపై ఆధారపడే బదులు అధికారులైనను, పదవిదారులైనను కేవలము తమ సిబ్బందిపై ఆధారపడకూడదు, స్వయముగా పర్యవేక్షించవలెను. Involve అగుటకు ప్రయత్నించవలెను. అప్పుడే సరియైన రీతిలో పని పూర్తి అగును. హ॥్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. మన జమాఅత్ ఆశించనిచో ఏమి జరగదు. కాని వారు ఆశించినచో పెద్ద పెద్ద కష్టమైన పనులు కూడ

కొన్ని రోజులలో పూర్తి అగును. మన లోని ప్రతి ఒక్కరు ఆశించినచో వరకే యుండకుండా ఆశించుట వరకు చేరవలెను. ఆశించగానే సంపూర్ణ శక్తులతో ఆ పనిని చేయవలెను, వెంటనే అల్లాహ్ తఆలాతో సహాయము కూడ కోరవలెను. ప్రత్యేకముగా నేను చూచినదేమనగా నా వద్దకు చాలా మంది వచ్చి మేము నమాజులను క్రమం తప్పకుండా చదవాలని కోరినా చదవలేక పోవుచున్నాము, మా కొరకు దుఆ చేయగలరని అందురు. ఇతర పనులు కోరగానే చేయుదురు. కాని నమాజ్‌ను హృదయపూర్వకముగా ఆశించరు. పూర్తి సామర్థ్యములను వినియోగించరు. అల్లాహ్ తఆలాతో సహాయము కోరరు. అందుకే నమాజుల అలవాటు పడదు. ఇటువంటి ఆశించుట కూడ ఆశించకపోవడమే. మానవుడు కోరినా చేయలేకపోవడం అసంభవం. వాస్తవానికి నమాజ్ వారి కొరకు ఒక అదనపు విషయము. ప్రపంచ పనికి మొదటి ప్రాధాన్యత ఇత్తురు. ఇదొక తప్పుడు పద్ధతి. అందుకే దీనిని ఆచరించరు. మానవుడు కోరినా, గట్టి నిర్ణయము తీసుకున్నా, దృఢ సంకల్పము చేసినా ఆ పని కాకపోవడం అసాధ్యము. ఇవి అలసత్వములు, నిర్లక్ష్యములు. అనవసరముగా దానికి ఆశ అను పేరు ఇత్తురు.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో మేము స్వయముగా విన్నాము. ఒక రోజు లేదా ధనికుడు ఎక్కడికైనా పోయినప్పుడు అతని రక్షకుడు కూడ వెంట పోవును. అతని వెంట యున్న వారు లోపలికి పోవుటకు అనుమతి కోరవలసిన అవసరముండదు. నేడు కూడ చూడుము. మంత్రులు, ఇతరులు వత్తురు. వారి ప్రోటోకాల్ అధికారులు లేదా రక్షకులు వారితో వెళ్లుదురు. వారు కూడ వెంట వత్తురని అనుమతి తీసుకోరు. మీ స్థాయి ఎంత చిన్నదైనను, మీరు దేవదూతలతో సంబంధములు ఏర్పరచుకొన్నచో వారెక్కడికి పోయినను మీరక్కడికి పోవుదురు. అల్లాహ్ తఆలాతో సంబంధము ఏర్పడినచో అతని దేవదూతలతో సంబంధము ఏర్పడును. మీరు వారి రక్షకులలో, సేవకులలో చేరుదురు. వారు ప్రజల హృదయములు, మెదడులలో ప్రవేశించినచో మీరు ప్రవేశింతురు. అల్లాహ్ తఆలా మీ కొరకు ఏర్పరచిన ఈ గొప్ప శక్తిని అర్థము చేసుకొనుము. మీ శక్తి ఆధ్యాత్మికతో ముడిపడియున్నది. దానిని దృఢపరచుటకు మీరు దేవదూతలతో అధిక సంబంధములు ఏర్పరచుకొనుము. తద్వారా మీరు ప్రజల హృదయముల వరకు చేరుదురు. మీరు ప్రజల హృదయముల వరకు చేరినప్పుడు ముసుగులన్ని దూరమగును. అల్లాహ్ తఆలా కాంతి ఎక్కడెక్కడికి చేరునో అక్కడక్కడికి మీరు కూడ చేరుదురు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. కనుక జల్సా లేదా ఇజ్తిమా సందర్భమున ఒక్క చోటకు చేరినప్పుడు, ఆధ్యాత్మికత ప్రగతి కొరకు సమావేశమైనప్పుడు దానిని పొందుటకు కృషి చేయవలెనని ఈ ప్రాథమిక సూత్రమును సదా గుర్తుంచుకోవలెను. తమ సమావేశములను తాత్కాలిక ఆధ్యాత్మిక సమావేశములుగా మార్చకుము. ఆధ్యాత్మిక ప్రభావములు శాశ్వతముగా యుండేటట్లు చేయుము. తద్వారా దేవదూతలు కూడ మనకు సహకరించువారగుదురు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ చేయుచున్నప్పుడు ఒక కుండ ఉడుకుచున్నట్లు మాకు తెలిసేదని అనుచరులు తెలిపేవారు. తమ మనసుల సంస్కరణ వైపు దృష్టి సారించుము, ధర్మబద్ధత, పవిత్రతను కల్పించుకొనుము.

మనము సత్కార్యములలోనే యున్నామని భావించకుము. మనము సదుద్దేశమే కలిగియున్నామని భావించకుము. వ్యక్తి ఎంత పుణ్యమైన పని చేసినను అందులో దుష్కార్యము ఏర్పడవచ్చును. వ్యక్తి ఎంత మంచి ఉద్దేశము కలిగియున్నను అతని విశ్వాసము చెడిపోయే అవకాశమున్నది. ఎందుకనగా విశ్వాసము మన కర్మల ఫలితముగా రాదు. అల్లాహ్ తఆలా కరుణతో వచ్చును. ఇదొక ప్రాథమిక విషయము. దీనిని గుర్తుంచుకొనుము. మన కర్మలు ఎన్ని యున్నను అల్లాహ్ తఆలా కరుణ లేనిచో, అతని అనుగ్రహము లేనిచో విశ్వాసము సంపూర్ణము కాదు. కనుక మీరు సదా అల్లాహ్ తఆలా కరుణపై దృష్టి సారించుము. మీ దృష్టి సదా అతని చేతుల వైపు యుండవలెను. అల్లాహ్ తఆలా ద్వారము నుండి బయటికి వచ్చిన తరువాత మరే ద్వారము నా కొరకు తెరుచుకోదని భావించినప్పుడే అల్లాహ్ తఆలా అనుగ్రహమును అతడు ఆకర్షించును. అందుకే మీ చూపు ఎల్లప్పుడు అల్లాహ్ తఆలా వైపు యుండవలెను. సదా పశ్చాత్తాపము. క్షమాపణ, అల్లాహ్ తఆలాతో అనుగ్రహమును కోరుచు, అతని దయను ఆశించుచు, అతన్ని ఆకర్షించుటకు ప్రయత్నించినప్పుడే అంతము మంచిగగును.

అహ్మదియ్యత్‌నకు శత్రువైన ఒక వ్యక్తి గురించి ప్రస్తావించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. మేము అహ్మదియ్యత్‌ను తొక్కి వేయుదుమని తీర్మానించినామని అతడు సవాలు విసిరెను. నీవు

తొక్కి చూడుమని నేను కూడ అతనికి సమాధానము ఇవ్వవచ్చును. కాని అతనితో నేనిట్లంటిని. ఒకరిని అంతము చేయుట, చేయక పోవడం అల్లాహ్ తఆలా అధికారములో గలదు. అతడు అనగా అల్లాహ్ తఆలా అంతము చేయదలచినచో మీలోని ఎవరు ప్రయత్నించవలసిన అవసరము లేదు. అతడు స్వయముగా అంతమొందించును. కాని అతడు మమ్ములను వుంచదలచినచో ఎవరు అంతము చేయలేరు. నేనది చేయుదును, నేనిది చేయుదునని అనే ప్రకటనల నుండి ధర్మబద్ధతయే రక్షించును. అల్లాహ్ తఆలా ఇట్లనెను. كَتَبَ اللّٰهُ لَاَغْلِبَنَّ اَنَا وَرُسُلِیْ అనగా నేను, నా ప్రవక్తలు జయింతుమని అల్లాహ్ తఆలా వ్రాసిపెట్టెను.

మన ప్రాణముల కంటే ఎక్కువ అల్లాహ్ తఆలా వాగ్దానముములపై మనకు నమ్మకము గలదు. అహ్మదియ్యత్ తప్పక విజయము సాధించును. మన జీవితములలో రావచ్చును లేదా తరువాత వచ్చును. కాని ఈ విజయములో భాగస్వాములగుటకు నిష్టాపరతపై నిలబడవలసిన అవసరమున్నది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. కొన్ని సం॥ల క్రితం ఉపవాసములుండవలెనని నేను కూడ చెప్పితిని. దీనిని ఆచరించువారు జమాఅత్‌లో ఇప్పటికి కొందరున్నారు. కనీసం మనమిప్పుడు 40 ఉపవాసములు వారానికొకటి చొప్పున అనగా ప్రత్యేకముగా 40 వారాల వరకు ఉపవాసములుండవలెను. దుఆలు చేయుము, అదనపు నమాజులు చదువుము, దానములు చేయుము, ఎందుకనగా జమాఅత్‌లలో కొనసాగుచున్న స్థితులను బట్టి కొన్ని చోట్ల చాలా కఠినత్వము వచ్చుచున్నది. పిల్లవాడు రోధించినప్పుడు తల్లి ఛాతిలో పాలు వచ్చినట్లే మనము అల్లాహ్ తఆలా ఆస్థానములో రోధించినప్పుడు ఆకాశము నుండి మన పోషకుని సహాయము అవతరించును. ఇన్షాఅల్లాహ్. మన మార్గములో గల అవరోధములు, కష్టములు దూరమగును. గతములో కూడ దూరమైనవి, ఇప్పుడు కూడ ఇన్షాఅల్లాహ్ దూరమగును. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. కొన్ని కష్టములను దూరము చేయుట మన పరిధిలో యుండదు. మనము శత్రువు నాలుకను మూయలేము. అతని కలమును నిలువరించలేము. వారి నాలుక, కలము నుండి వెలువడే దానిని వినే, చదివే సాహసము మనము చేయలేము.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. పాకిస్తాన్‌లో అహ్మదీయులకు వ్యతిరేకంగా చట్టము కూడ గలదు. వ్యతిరేకులకు చట్టము సహకరించును, వ్యతిరేకులు తలచినది చేయుదురు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు వ్యతిరేకంగా నోటికి వచ్చినట్లు దూషింతురు. అహ్మదీయులను హింసలకు గురిచేయుదురు. న్యాయస్థానములు కూడ ఇప్పుడు చిన్న చిన్న విషయములపై శిక్షించుటకు కంకణం కట్టుకొన్నవి. కనుక మనము అల్లాహ్ తఆలా ఆస్థానములో అధికముగా రోధించవలసిన అవసరమున్నది. ప్రతేక్యముగా పాకిస్తాన్ అహ్మదీయులు గతము కంటే అధికముగా ఇటువైపు దృష్టి సారించవలెను. విధేయతతో అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లుము. నవాఫిల్ చదువుచు దానములు చేయుము, ఉపవాసములుండుము. దుఆలు చేయుచు అల్లాహ్ తఆలా కరుణను ఉత్తేజపరచకుండా మనకు మరో మార్గము లేదు. ఎక్కడెక్కడ అహ్మదీయులపై ఈ హింసలు జరుగుచున్నవో, ఏ ఏ దేశములలో, ఏ ఏ ప్రాంతములలో ఈ హింసలు జరుగుచున్నవో అక్కడి అహ్మదీయులకు అల్లాహ్ తఆలా ఇటువంటి దుఆలు చేయు అనుగ్రహమిచ్చుగాక! అవి అల్లాహ్ తఆలా సింహాసనమును కదిలించుగాక! ఇతర అహ్మదీయులు కూడ జమాఅత్ ప్రగతి, హింసల నుండి మోక్షము పొందుటకు దుఆల వైపు ప్రత్యేక శ్రద్ధ వహించుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! (ఆమీన్)

BOOK POST (PRINTED MATTER)

To,

..............................................................................

..............................................................................

..............................................................................